# ఆళ్ళగడ్డ సమాచారం

## వరి రైతును వణికిస్తున్న పొగమంచు


వరిపై కమ్ముకున్న పొగ మంచు

ఆళ్ళగడ్డ, నవంబర్ 11 (ఆన్‌లైన్): ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వరి పంటకు ప్రస్తుతం పడుతున్న పొగ మంచు శాపంగా మారింది. పైర్లు ప్ర స్తుతం పొట్ట, కంకి దశలో ఉన్నాయి పొగ మంచులో అత్యధికంగా ఉన్న కార్బన్ మోనాక్సైడ్ వరి పంట దిగు బడిపై ప్రభావం చూపుతుండడంతో రైతాంగంలో కలవరం నెలకొంది. నెలరోజుల్లో పంటచేతికి వస్తుందను కునే దశలో పోగమంచు రైతుల ఆశలపై నీళ్ళు చల్లుతోంది. వడ్లగింజ పాలు పోసుకోని గింజ గట్టిపడే దశలో పొగ´మంచు వస్తే వరి పంటలో తాలు ఎక్కువగా పోతుం దని రైతులు ఆన్‌లైన్‌తో ఆవేదన వ్యక్తం చేశారు. ఆగస్ట్‌లో నాట్లు వేసిన వరి పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోయ్యే అవకాశాలున్నాయి. పొగమంచు ప్రభావంతో ఎకరాకు ఐదు బస్తాల దిగుబడి తగ్గిపోతాయని రామక్రిష్ణ అనే రైతు ఆన్‌లైన్‌తో ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం మీద వరి పంటపై ప్రభావం చూపుతున్న పొగమంచు రైతాంగాన్ని కలవరపాటుకు గురి చేస్తుంది.

## రైతులకు రుణ ప్రోత్సాహకం


సమావేశంలో మాట్లాడుతున్న నూర్జహాన్

చాగలమర్రి, నవంబర్ 12(ఆన్‌లైన్): చాగలమర్రి మండలంలోని 2004 వ సంవత్సరం నుంచి రుణాలు చెల్లించిన రైతులకు రుణ పోత్సాహకం అందచేసే రైతుల వివారాలను సిద్ధం చేయాలని ఎండిఓ నూర్జహాన్ బుధవారం తెలిపారు. ఎండిఓ కార్యాలయంలో బ్యాంక్ అధికారులతో కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. రుణాలు తిరిగి చెల్లించిన రైతుల వివరాలను పకడ్బందీగా తయారు చేయాలని ఆమె కోరారు. సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ భాస్కర్‌రావు పాల్గొన్నారు.

### విద్యార్థులకు
## ఉపకార వేతనాల పంపిణీ


చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

చాగలమర్రి, నవంబర్ 12(ఆన్‌లైన్): చాగలమర్రి బాలుర పాఠశాలలో చదువుతున్న 86 మంది మైనార్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు సర్పంచ్ అన్సర్‌బాష బుధవారం పంపిణీ చేశారు. 6,7వ తరగతి విద్యార్థులకు రూ.600 8, 9, 10వ తరగతి విద్యార్థులకు రూ.800లు పంపిణి చేశారు. 49 వేలరూపాయల ఉపకార వేతనాలు పంపిణీ చేసినట్లు అన్సర్ భాష తెలిపారు. కార్యక్రమంలో ఎండిఓ నూర్జహన్,హెచ్ఎం భాష పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలు సద్వినియోగం చేసుకోండి

సంద్యాలఅర్బన్, నవంబరు 12 ( ఆన్‌లైన్): ఉపకార వేతనాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శిల్పా కోరారు. బుధవారం పట్టణంలోని కాదర్‌బాద్ నరసింగరావు మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే శిల్పా ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**ఏపిపిఎస్సీ సభ్యుడు నౌమాన్‌కు సన్మానం :** రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు, మాజీ మున్సిపల్ చైర్మన్, పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ నౌమాన్‌ను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా ఈ సన్మానం జరిగింది.

**భోజన పథకం తనిఖీ :** పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని చైర్మన్ కైప రాముడు, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు ఇస్తున్న వంటకాలను స్వ యంగా తిని పరిశీలించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సహదేవుడు, కౌన్సిలర్ రాహేలమ్మ, రవీంద్రనాథ్, హనుమంతు, హెచ్ఎం చలపతి, ఉపాధ్యాయులు రాంప్రసాద్, ప్రభాకర్, లోకేష్, శివ, దస్తగిరి, సుబ్బయ్య పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

సంద్యాల, నవంబరు 12 ( ఆన్‌లైన్): విద్యుత్ కోతతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను అజ్ఞానులను చేస్తుందని సిపిఐయు కార్యదర్శి మస్తాన్‌వలి అన్నారు. కార్తీక మాసం అయినప్పటికీ ప్రతి రోజూ తెల్లవారు జామున కూడా కోత విధిస్తుండడం దారుణమన్నారు. ఈమాసంలో మహిళలు తెల్లవారుజామున పూజలు చేస్తామని ఆ అవకాశం కూడా లేకుండా ప్రభుత్వం కోత విధిస్తుందన్నారు.

## ఉపాధి కూలికి ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం అంద జేస్తున్న దృశ్యం

రుద్రవరం, నవంబర్ 12 (ఆన్‌లైన్) : మండలంలోని కొండమాయపల్లె గ్రామానికి చెందిన ఓబులేసు అనే ఉపాధి కూలి ఇటీవల గుండె పోటుతో మృతి చెందాడు. బుధవారం ఆమ్‌ఆద్మి బీమా పథకం కింద మృతుని భార్య ఓబులమ్మకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బీమామిత్ర సభ్యురాలు విజయలక్ష్మి అందజేశారు. మిగిలిన 25 వేల రూపాయల చెక్కును త్వరలో అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సిసి శ్రీనివాసులు పాల్గొన్నారు.

### ఎబివిపి ఆధ్వర్యంలో
## విద్యాసంస్థల బంద్

ఆళ్ళగడ్డ, నవంబర్ 12 (ఆన్‌లైన్): ఆళ్ళగడ్డ పట్టణంలో ఎబివిపి రాష్ట్రస్థాయి పిలుపు మేరకు విద్యాసంస్థల బంద్ జరిగింది. పట్టణ ప్రముఖ్ రాజశేఖర్‌రెడ్డి, కార్యదర్శి సుధాకర్‌ల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలతో పాటు డిగ్రీ కళాశాలలు మూసివేశారు. దేశంలో అక్రమ చోరబాటుదారులకు నిరసనగా బంద్ చేస్తున్నట్లు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. అక్రమ చోరబాటులను నిరోదించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

### నిరక్ష్యరాస్యతను తగ్గించడానికే
## ఓపెన్ స్కూల్ విధానం

రుద్రవరం, నవంబర్ 12 (ఆన్‌లైన్) : నిరక్షరాస్యత తగ్గించి అక్షరాస్యతను పెంచడానికి ప్రభుత్వం ఓపెన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టిందని ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి అన్నారు. బుధవారం రుద్రవరం పురవీధులలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 14 సంవత్సరాలపై బడి ఉన్న ప్రతి ఒక్కరూ చదువు కోవడానికి అనుగుణంగా పాఠశాలలో విద్య భోధిస్తామన్నారు. 14 సంవత్సరాలపైనున్న పిల్లలందరిని ఓపెన్ స్కూల్లో చేర్పించాలని ఆమె కోరారు.

### చదువు మానేసిన విద్యార్థులకు ఓపెన్‌స్కూల్

ఆళ్ళగడ్డ, నవంబర్ 12 (ఆన్‌లైన్): చదువుకు స్వస్తి చెప్పినవారి విద్యాభ్యాసం కొనసాగించడానికి ప్రభుత్వం ఓపెన్ స్కూళ్లను ఏర్పాటు చేసిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిలాన్ బుధవారం తెలిపారు. చదువుకు స్వస్తి చెప్పిన విద్యార్థులు ఓపెన్‌స్కూల్ ద్వారా విద్యాభ్యాసాన్ని కొనసాగించవచ్చని ఆయన తెలిపారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

## బిసి సంఘాల హర్షం

సంద్యాల(కల్చరల్), నవంబరు 12 ( ఆన్‌లైన్): వెనుకబడిన తరగతుల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిపూలే జయంతి, వర్ధంతులను అధికారికంగా జరిపేందుకు ప్రభుత్వం నిర్ణయించడంపై బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాలచంద్రుడు, నాయకులు వేణుగోపాల్‌నాయుడు, నాగరాజరావు, శేఖర్, పుల్లయ్య, పులికొండన్నలు హర్షం వ్యక్తం చేశారు.

### ఉపసర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం

రుద్రవరం, నవంబర్ 12 (ఆన్‌లైన్) : మండలంలోని బీరువోలు పంచాయతీ వార్డు మెంబర్‌లు ఉపసర్పంచ్‌గా వెంకటపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఇఓపిఆర్‌డి శివమల్లేశ్వరప్ప బుధవారం తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రామనరసింహుడు, లక్ష్మికాంత్, కార్యదర్శి వెంకటయ్యలు పాల్గొన్నారు.

### బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ

శిరివెళ్ళ, నవంబర్ 12 (ఆన్‌లైన్) : శిరివెళ్ల ఎస్ఐగా కంబగిరి రాముడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా చేస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

### రూ.9 వేలు చోరీ

మహానంది, ( ఆన్‌లైన్):మహానంది క్షేత్రంలో బుధవారం ఢిల్లీకి చెందిన ఒక భక్తుడి వద్ద ఉన్న రూ.9వేలు చోరీ అయింది. స్నానం చేస్తున్న సమయంలో ఈ చోరీ జరగడంతో భక్తుడు లబోదిబో మంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

### సర్వేలపై సమీక్ష సమావేశం

నంద్యాల(కల్చరల్), ( ఆన్‌లైన్): నంద్యాల డివిజన్ పరిధిలోని 17 మండలాల సర్వేయర్లకు బుధవారం ఆర్డీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దక్షిణామూర్తి, స్పెషల్ యూనిట్ అధికారులు, ఎస్ఆర్‌బిసి, తెలుగుగంగ, గాలేరు నగరి అధికారులు హాజరయ్యారు.

## తహసిల్దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు

శిరివెళ్ళ, నవంబర్ 12 (ఆన్‌లైన్) : మండలంలోని మహదేవపురం గ్రామానికి చెందిన పి. శ్రీనివాసులుపై తహసిల్దార్ శ్రీనివా సులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కంబగిరి రాముడు బుధవారం తెలిపారు. గ్రామ సమీపంలోని 388/1,388/2 సర్వే నెంబర్‌లో గల ఐదు ఎకరాల ఊరకుంట భూమికి నకిలీ డి పట్టాలు నకిలీ పాసుపుస్తకం పుట్టించి భూమిని కబ్జా చేశాడని తహసిల్దార్ ఫిర్యాదులో పెర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు.

## చురుగ్గా హైవే రోడ్డు పనులు

చాగలమర్రి, నవంబర్ 12(ఆన్‌లైన్): చాగలమర్రి మండలంలో పెద్దభోదనం, నగళ్ళపాడు చాగలమర్రి గ్రామాల్లో 18వ జాతీయరహదారి పనులు చురుకుగా జరుగుతున్నాయి. చాగలమర్రి సరిహద్దు వరకు ఇరువైపుల తారు రోడ్డు వేస్తామని సంబంధిత అధికారులు ఆన్‌లైన్‌తో తెలిపారు. వారం రోజులలో పనులు పూర్తి చేస్తామన్నారు.


రోడ్డు పనులు చేస్తున్న దృశ్యం